# యిర్మీయా 1వ అధ్యాయము

**1** బెన్యామీను దేశమందలిఅనాతోతులో కాపురమున్న యాజకులలో ఒకడై, హిల్కీయా కుమారుడైన
యిర్మీయా వాక్యములు 2 – ఆమోను, కుమారుడైన యోషీయా యూదాకు రాజైయుండగా అతని యేలుబడి
పదుమూడవ సంవత్సరమున యెహోవా వాక్కు యిర్మీయాకు ప్రత్యక్ష మాయెను. 3 మరియు యోషీయా కుమారుడగు
యెహో యాకీము యూదాకు రాజై యుండగాను, యోషీయా కుమారుడగు సిద్కియా యూదాకు రాజైయుండగాను,
అతని యేలుబడి పదునొకండవ సంవత్సరమువరకును, అనగా ఆ సంవత్సరమున అయిదవ నెలలో యెరూషలేము
చెరదీసికొని పోబడు వరకును ఆ వాక్కు ప్రత్యక్షమగు చుండెను. 4 యెహోవావాక్కు నాకు ప్రత్యక్షమై యీలాగు
సెలవిచ్చెను5 –గర్భములో నేను నిన్ను రూపింపక మునుపే నిన్నెరిగితిని,నీవు గర్భమునుండి బయలుపడక మునుపే
నేను నిన్ను ప్రతిష్ఠించితిని, జనములకు ప్రవక్తగా నిన్ను 6 నియమించితిని. 6అందుకు – అయ్యోప్రభువగు
యెహోవా, చిత్తగించుము నేను బాలుడనే; మాటలాడుటకు నాకు శక్తి చాలదని నేననగా7 యెహోవా నాకీలాగు
సెలవిచ్చెను– నేను బాలుడననవద్దు; నేను నిన్ను పంపువారందరియొద్దకు నీవు పోవలెను, నీకాజ్ఞాపించిన
సంగతులన్నియు చెప్ప వలెను, 8 వారికి భయపడకుము, నిన్ను విడిపించుటకు నేను నీకు తోడైయున్నాను; ఇదే
యెహోవా వాక్కు.9 అప్పుడు యెహోవా చేయి చాపి నా నోరుముట్టి యీలాగు సెలవిచ్చెను – ఇదిగో నేను నీ
నోట నా మాటలు ఉంచియున్నాను. 10 పల్లగించుటకును విరుగగొట్టుటకును, నశింపజేయుటకును
పడద్రోయుటకును, కట్టుటకును, నాటుటకును నేను ఈదినమున జనములమీదను రాజ్యములమీదను నిన్ను
నియమించియున్నాను. 11 మరియు యెహోవా వాక్కు నాకు ప్రత్యక్షమై –యిర్మీయా, నీకేమి కనబడుచున్నదని
సెలవిచ్చెను. అందుకు – బాదముచెట్టు చువ్వ కనబడుచున్నదని నేననగా 12 యెహోవా – నీవు బాగుగా
కనిపెట్టితివి; నేను చెప్పిన వాక్యమును నెరవేర్చుటకు నేను ఆతుర పడుచున్నాననెను.13 రెండవమారు యెహోవా
వాక్కు నాకు ప్రత్యక్షమై– నీ కేమి కనబడుచున్నదని సెలవియ్యగా నేను– మసలుచున్న బాన నాకు కనబడుచున్నది;
దాని ముఖము ఉత్తర దిక్కునకు తిరిగియున్నదంటిని. 14 అందుకు యెహోవా ఈలాగు సెలవిచ్చెను –
ఉత్తరదిక్కునుండి కీడు బయలుదేరి యీ దేశనివాసు లందరి మీదికి వచ్చును. 15 ఇదిగో నేను ఉత్తరదిక్కున
నున్న రాజ్యముల సర్వవంశస్థులను పిలిచెదను, వారు వచ్చి ప్రతివాడును యెరూషలేము గుమ్మములలోను,
యెరూషలేము చుట్టునున్న ప్రాకారములన్నిటికి ఎదురుగాను, యూదాపట్టణములన్నిటికి ఎదురు గాను తమ
సింహాసనములను స్థాపింతురు. 16 అప్పుడు యెరూషతేమువారు నన్ను విడిచి అన్యదేవతలకు ధూపమువేసి,
తమ చేతులు రూపించిన వాటికి నమస్కరించుటయను తమ చెడుతనమంతటినిబట్టి నేను వారిని గూర్చిన నా
తీర్పులు ప్రకటింతును.17 కాబట్టి నీవు నడుముకట్టు కొని నిలువబడి నేను నీ కాజ్ఞాపించునదంతయు వారికి
ప్రకటన చేయుము; భయపడకుము లేదా నేను వారి యెదుట నీకు భయము పుట్టింతును. 18 యూదా రాజుల
యొద్దకు గాని ప్రధానులయొద్దకు గాని యాజకులయొద్దకుగాని దేశనివాసులయొద్దకుగాని, యీదేశమంతటిలో
నీవెక్కడికి పోయినను, ప్రాకారముగల పట్టణముగాను ఇనుపస్తంభముగాను ఇత్తడి గోడలుగాను నీవుండునట్లు
ఈ దినమున నిన్ను నియమించి యున్నాను. 19 వారు నీతో యుద్ధముచేతురు గాని నిన్ను విడిపించుటకు నేను
నీకు తోడైయున్నందున వారు నీపైని విజయము పొందజాలరు; ఇదే యెహోవా వాక్కు.

# Jeremiah 1

1 The words of Jeremiah the son of Hilkiah, of the priests that were in Anathoth in the land of Benjamin:

2 To whom the word of the LORD came in the days of Josiah the son of Amon king of Judah, in the thirteenth year of his reign.

3 It came also in the days of Jehoiakim the son of Josiah king of Judah, unto the end of the eleventh year of Zedekiah the son of Josiah king of Judah, unto the carrying away of Jerusalem captive in the fifth month.

4 Then the word of the LORD came unto me, saying,

5 Before I formed thee in the belly I knew thee; and before thou camest forth out of the womb I sanctified thee, and I ordained thee a prophet unto the nations.

6 Then said I, Ah, Lord GOD! behold, I cannot speak: for I am a child.

7 But the LORD said unto me, Say not, I am a child: for thou shalt go to all that I shall send thee, and whatsoever I command thee thou shalt speak.

8 Be not afraid of their faces: for I am with thee to deliver thee, saith the LORD.

9 Then the LORD put forth his hand, and touched my mouth. And the LORD said unto me, Behold, I have put my words in thy mouth.

10 See, I have this day set thee over the nations and over the kingdoms, to root out, and to pull down, and to destroy, and to throw down, to build, and to plant.

11 Moreover the word of the LORD came unto me, saying, Jeremiah, what seest thou? And I said, I see a rod of an almond tree.

12 Then said the LORD unto me, Thou hast well seen: for I will hasten my word to perform it.

13 And the word of the LORD came unto me the second time, saying, What seest thou? And I said, I see a seething pot; and the face thereof is toward the north.

14 Then the LORD said unto me, Out of the north an evil shall break forth upon all the inhabitants of the land.

15 For, lo, I will call all the families of the kingdoms of the north, saith the LORD; and they shall come, and they shall set every one his throne at the entering of the gates of Jerusalem, and against all the walls thereof round about, and against all the cities of Judah.

[16]And I will utter my judgments against them touching all their wickedness, who have forsaken me, and have burned incense unto other gods, and worshipped the works of their own hands.

[17]Thou therefore gird up thy loins, and arise, and speak unto them all that I command thee: be not dismayed at their faces, lest I confound thee before them.

[18]For, behold, I have made thee this day a defenced city, and an iron pillar, and brasen walls against the whole land, against the kings of Judah, against the princes thereof, against the priests thereof, and against the people of the land.

[19]And they shall fight against thee; but they shall not prevail against thee; for I am with thee, saith the LORD, to deliver thee.